కంది: బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



పటాన్‌చెరు: స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: జెండాకు సెల్యూట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కోహీర్: జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జెండావిష్కరించిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

త్రివర్ణ శోభితం

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు | ఊరూరా రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా

మూడు రంగుల జెండాలు నింగిలో గర్వంగా రెపరెపలాడాయి. ఊరూ, వాడా త్రివర్ణ శోభితంగా మారింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరుపుకొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, సంఘాలు, యూనియన్ల ఆధ్వర్యంలో జెండాకు వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. నాటి త్యాగాలే నేటి స్వాంతంత్ర్య ఫలాలని నాటి ఘట్టాలను నెమరువేసుకున్నారు. పాఠశాలల్లో నిర్వహించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మహనీయుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 15



అందోల్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

సంగారెడ్డి: ఎస్పీ కార్యాయంలో జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్

బొల్లారం: మహాత్ముడికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ రోజాబాల్ రెడ్డి

సంగారెడ్డి: సెల్యూట్ చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ఝరాసంగం: తహసీల్ కార్యాలయ ఆవరణలో..

రాయికోడ్: జెండాకు వందనం చేస్తున్న దృశ్యం

హత్నూర: ఎంపీడీవో కార్యాలయంలో..

పటాన్‌చెరు: ఇస్నాపూర్‌లో..

కల్హేర్: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ శివ శ్రీనివాస్

సంగారెడ్డి: జెండా ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి

సదాశివపేట: జెండా ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ అపర్ణ

అమీన్‌పూర్: అమీన్‌పూర్‌లో జెండాకు సెల్యూట్

రామచంద్రాపురం: కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో..

మునిపల్లి: బుధేరా పోలీస్‌స్టేషన్‌లో..

వట్‌పల్లి: ఝాన్సీలక్ష్మీబాయి వేషధారణలో చిన్నారి

గుమ్మడిదల: బొంతపల్లిలో..

మనూరు: ఎంపీడీఓ కార్యాలయం వద్ద..

పుల్కల్: కేజీబీవీలో జెండావిష్కరిస్తున్న ఎస్ఓ ఇందిరా

జిన్నారం: సైనిక వేషధారణలో విద్యార్థుల విన్యాసాలు

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

కలెక్టరేట్‌లో జాతీయ గీతం ఆలపిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

జాతీయ జెండా ఆవిష్కరణలో కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 15: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు కృషి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురిలతో కలిసి గురువారం కలెక్టరేట్ ఆవరణలో ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. తన చిన్నారి కూతురుతో కలిసి జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించిందని, అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందినప్పుడే ఆర్థిక స్వావలంబన ఏర్పడుతుందన్నారు. సమష్టి కృషితో జిల్లాను అభివృధిపథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.

తన కూతురుతో కలిసి అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

తులసీరామ్ రాథోడ్‌కు ఎమ్మెల్సీ అభినందన



డాక్టర్ తులసీరామ్ రాథోడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, తదితరులు

కోహీర్, ఆగస్టు 15: ఉపాధ్యాయుడిగా 30 ఏండ్లు గిరిజనుల్లో చైతన్యం తీసుకువచ్చిన తులసీరామ్ రాథోడ్ గౌరవ డాక్టరేట్ అందుకోవడం అభినందనీయమని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని శ్రీనివాస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన అభినందన సభకు హాజరై మాట్లాడారు. బంజారా ఎంప్లాయిస్ సేవా సమితి పేరుతో విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, మూఢనమ్మకాల నిర్మూలన, తదితర అంశాలపై గిరిజనులను చైతన్యం చేయడం అభినందనీయమని ఆయన సేవలను కొనియాడారు. పాండిచ్చేరికి చెందిన శాంతి యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకోవడం గర్వ కారణమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీరామ్ రాథోడ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు వరాలు, శ్రీనివాస్, సురేందర్, నర్సయ్య, ప్రదీప్‌కుమార్, బాలయ్య, శివరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగయ్యస్వామి, కార్యదర్శి రమేశ్‌బానోత్, ఎంఈవోలు శ్రీనివాస్ బానోత్, మారుతి రాథోడ్, డాక్టర్ సునీల్‌కుమార్, నాయకులు హిరాలాల్ చవ్వాణ్, దేవిసింగ్ రాథోడ్, సుభాశ్‌రాథోడ్, శ్రీశైలం, చంద్రురాథోడ్, చిట్టిబాబు, భోజరాజు, అమర్‌నాథ్‌రెడ్డి, విఠల్, శంకర్ పాల్గొన్నారు.

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

అమీన్‌పూర్, ఆగస్టు 15: కొత్తగా నిర్మాణం చేపట్టిన భవనం పైనుంచి కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై సోమేశ్వరి కథనం ప్రకారం.. మండలంలోని కిష్టారెడ్డిపేటలో సుబ్బరాజు అనే బిల్డర్ కొత్తగా నిర్మిస్తున్న భవనం వద్ద కమల్ భగవత్ యాదవ్(29) మేస్త్రీ పని చేస్తున్నాడు. భగవత్ యాదవ్ ఐదో అంతస్తుపైన ప్లాస్టరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. వెంటనే దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అతడి భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బడంపేటలో లక్ష బిల్వార్చన

కోహీర్, ఆగస్టు 15: శ్రావణ మాసోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని బడంపేట రాచన్నస్వామి ఆలయంలో గురువారం లక్ష బిల్వార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడి పేరున సహస్ర నామాలను పఠిస్తూ స్వామివారికి బిల్వ పత్రాలను సమర్పించారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

క్రషర్ ఏర్పాటు వద్దంటూ ఆందోళన

జిన్నారం, ఆగస్టు 15: రాళ్లకత్వ గ్రామ పరిధిలో కంకర క్రషర్, క్వారీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్నా పనులు మాత్రం ఆగడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం గ్రామ ప్రధాన రోడ్డుపై గ్రామస్తులు బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామంలోని అసైన్డ్ భూమిలో నిబంధనలను విరుద్ధంగా క్వారీ, క్రషర్‌ను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఆర్డీవో, తహసీల్దార్, ఇరిగేషన్, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని వాపోయారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా రాళ్లకత్వ గ్రామానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించకుంటే పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రాణాలను ఫణంగా పెట్టి ఉద్యమాలు చేస్తామని, ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన చేస్తున్న రాళ్లకత్వ గ్రామస్తులు

కడుపు నొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

ఆర్తిదేవి(ఫైల్)

గుమ్మడిదల, ఆగస్టు 15: కడుపు నొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం దోమడుగు గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన చందన్‌కుమార్ ఐదేండ్ల క్రితం బొంతపల్లి పారిశ్రామికవాడలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో పని చేస్తున్నాడు. ఆయన చెల్లెలు ఆర్తిదేవి, బావ సికిందర్ బతుకుదెరువు కోసం రెండేళ్ల క్రితం దోమడుగుకు వచ్చారు. దంపతులిద్దరూ ఓ పరిశ్రమలో కూలీగా పని చేసుకుంటున్నారు. గురువారం ఆర్తిదేవి పిల్లలు పాఠశాలకు వెళ్లారు. భర్త సికిందర్ గండి మైసమ్మకు గ్యాస్ సిలిండర్ తీసుకురావడానికి వెళ్లగా ఆ సమయంలో కడుపు నొప్పి తీవ్రంగా రావడంతో భరించలేక ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పాఠశాల నుంచి వచ్చిన పిల్లలు అమ్మను చూసి బోరున విలపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

గుమ్మడిదల, ఆగస్టు 15: అన్నారం సర్వే నంబర్ 261లోని ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరహరి, సంజీవ రెడ్డి, దర్గ శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఇక్కడ ఇంటి స్థలం లేకున్నా ఐదు ఇంటి నంబర్లను ఇచ్చిన గత పంచాయతీ ఈవోను జిల్లా పంచాయతీ అధికారి సస్పెండ్ చేసినా కబ్జాలు ఆగడం లేదని ఆరోపించారు. అక్రమంగా ఇచ్చిన ఇంటి నంబర్లను తొలిగించకపోవడంతో ఆ నంబర్లతో రియల్ వ్యాపారులు కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను రక్షించాలని కోరారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందించి ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, ఆగస్టు 15: క్యాన్సర్ బాధితుడికి బీఆర్ఎస్ నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఆర్థిక సాయమందించారు. మండల కేంద్రానికి చెందిన గాండ్ల సత్యగిరి కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న సీజీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి గురువారం బాధితుడిని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. వీరితోపాటు మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు దేవేందర్‌రెడ్డి, సూర్యనారాయణ, బండాల భాస్కర్, శ్రీనివాస్, కృష్ణ, నర్సింలు తదితరులు ఉన్నారు.

కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బీఆర్ఎస్ కార్యకర్త ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యేభూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 15: మండలంలోని లింగాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఈశ్వరప్ప అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన సందర్భంగా గురువారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఈశ్వరప్పను కలుసుకొని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సతీశ్, మాజీ ఎంపీటీసీ కృష్ణ, నాయకులు సంగమేశ్, లక్ష్మణ్, అంజన్న, గురుస్వామి, శంకర్ ఉన్నారు.

పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

సీసీ కెమెరాలను ప్రారంభించిన సంజయ్‌కుమార్

కల్హేర్, ఆగస్టు 15: శాంత డెవలపర్ సంగారెడ్డి యజమాని సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మాసాన్‌పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పాఠశాలలో విలువైన వస్తువులు, రికార్డులు ఉన్నాయని వాటి భద్రత కోసం సీసీ కెమరాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో శంకర్ తెలిపారు. సీసీ కెమరాలను ఏర్పాటు చేయించినందుకు సంజయ్‌కుమార్‌కు అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు, నాయకులు మోహన్‌రెడ్డి, నారాయణ రెడ్డి, గోపాల్, నారాయణరావు, అంజిరెడ్డి, శ్రీనివాస్, పోచయ్య, అశోక్‌గుప్తా, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిన్నారంలో భారీ వర్షం

జిన్నారం, ఆగస్టు 15: జిన్నారం మండల పరిధిలో గురువారం సాయంత్రం వాన దంచికొట్టింది. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ప్రారంభమైన వాన గంటకు పైగా ఆగకుండా కురిసింది. ఆకాశం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకొని చీకటిగా మారింది. చల్లని గాలుల మధ్య వాన చిన్నగా ప్రారంభమై భారీ వర్షం పడింది. వానతో వరి, ఇతర పంటలకు మేలు జరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. గడ్డపోతారం, ఖాజీపల్లి, బొల్లారం పారిశ్రామికవాడల్లో పరిశ్రమలు యథాప్రకారం రసాయన వ్యర్థాలను వర్షం నీటితో కలిపి వదిలాయి. ఖాజీ చెరువు, అయ్యమ్మ చెరువు, ధరిమి చెరువు, గండి చెరువులోకి రసాయన వ్యర్థాలు కలిసిన వర్షపు నీరు చేరుకుంది.